

## ఆదర్శ పాఠశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సదాశివనగర్,జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. ఉమ్మడి సదాశివనగర్ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు సదాశివనగర్ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశం పొందడానికి ఏప్రిల్ 13న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షకు హజరై ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు వచ్చేనెల 28వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, మరిన్ని వివరాలకు తెలంగాణ ఎంఎస్. సీజీజీ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు, ఆంధ్రజ్యోతి సిబ్బంది



మొదటి బహుమతి గెలుపొందిన స్వప్నకు నగదు అందజేస్తున్న దృశ్యం

# మంత్ర ముగ్గులై..!

...ఇలపై ఆకట్టుకున్న రంగవల్లులు

- 'ఆంధ్రజ్యోతి, ఏబీఎన్' ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన
- ముగ్గులు వేసేందుకు భారీగా తరలివచ్చిన మహిళలు, యువతులు
- తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలను చాటేలా రంగవల్లులు, ముత్యాల ముగ్గులు
- మొదటి బహుమతిని దక్కించుకున్న పి.స్వప్న
- రెండవ స్థానంలో నిలిచిన డి.నవనీత
- మూడవ బహుమతి పొందిన ఏ.శృతి

కామారెడ్డి టౌన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహించిన సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)' ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. కామారెడ్డి పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల మైదానంలో ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటలకే మహిళలు, యువతులు భారీ సంఖ్యలో మైదానానికి చేరుకున్నారు. 10.30 గంటలకు ప్రారంభమైన ముగ్గుల పోటీల్లో రంగురంగుల ముగ్గులు వేశారు. ఇందులో ముఖ్యంగా చుక్కల ముగ్గులు, ప్రకృతి పరమైనవి, సందేశాలు ఇచ్చేవి, తదితర ముగ్గులను పరిగణలోకి తీసుకుని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. దీనిలో భాగంగా ప్రథమ బహుమతిని మాచారెడ్డి మండలం చుక్కాపూర్‌కు చెందిన స్వప్న, ద్వితీయ బహుమతిని బాన్సువాడకు చెందిన డి.నవనీత, తృతీయ బహుమతిని కామారెడ్డికి చెందిన అశ్వినీలు గెలుపొందారు. ప్రథమ బహుమతికి రూ.6 వేలు, ద్వితీయ బహుమతికి రూ.4 వేలు, తృతీయ బహుమతికి రూ.3 వేల నగదు బహుమతులను, మెమోంటోలను అందజేశారు. అలాగే ముగ్గురు మహిళలు కన్సోలేషన్ బహుమతులు గెల్చుకున్నారు. కాగా, పోటీల్లో పాల్గొన్న 38 మందికి కూడా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలతో సరస్వతీ శిశు మందిర్ మైదానమంతా మహిళలు, యువతులతో కోలాహలంగా మారింది. ఈ ముత్యాల ముగ్గుల పోటీకి స్పాన్సర్లుగా కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియచంద్రశేఖర్‌రెడ్డి, వైభవ్ ఎకో టౌన్‌షిప్, జ్యోతినగర్ వెంచర్ వారు వ్యవహరించారు. ఈ సందర్భంగా లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ముగ్గుల పోటీకి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన శ్రీలత, వాణిలు మాట్లాడుతూ మహిళలు తమ ఇళ్ల ముందు ఆవు పేడతో కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసేది దేవతలను భువి పైకి ఆహ్వానించడానికేనని అన్నారు. సంక్రాంతి పండగ అంటేనే ముగ్గులు అని అన్నారు. రంగురంగుల ముగ్గులు, చుక్కల ముగ్గులు వేసే గొప్ప పండగ అన్నారు. మహిళల కోసం ప్రత్యేక పండగ కేవలం సంక్రాంతియేనన్నారు. ఈ పండగను మహిళలు ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాలు, పసుపుకుంకుమలు కలకాలం ఉండాలనే మహిళలు ముగ్గులు వేస్తారన్నారు. అంతేకాకుండా ముగ్గులు అంటేనే వీటికి సంకేతమన్నారు. పూజ గదిలో, వాకిళ్లలో, పూజలు ప్రారంభించే ముందు, హోమ గుండం, తదితర చోట్ల కూడా ముగ్గులు వేయడమంటే వాటికున్న ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ రిపోర్టర్ పంచరెడ్డి ప్రశాంత్, 'ఆంధ్రజ్యోతి, ఏబీఎన్' రిపోర్టర్లు శ్రీనివాస్, శంబులింగం, గనోబ బాస్కర్‌రావు, దుర్గయ్య, దుబ్బాక శివకుమార్, సురేష్, ముదాం శివశంకర్, బాలకిషన్, అనిల్‌కుమార్, మారుతి, నవీన్‌రావు, సర్క్యులేషన్ ఏసీవో నరేందర్, ఎస్ఆర్ శ్రీశైలం, రాజు, తదితరులు పాల్గొన్నారు.



1



2



3

మొదటి మూడు వరుస బహుమతులను సాధించిన ముగ్గులతో విజేతలు



ముగ్గులను పరిశీలిస్తున్న యువతులు



### మహిళా చైతన్యం కోసం ఎంతో బాగుంది

: పి.స్వప్న, మొదటి బహుమతి విజేత్న, చుక్కాపూర్



మహిళల చైతన్యం కోసం 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముగ్గుల పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ముగ్గులు వేయడం కళను వెలికితీసేందుకు దోహదపడుతుంది. జనవరి వచ్చిందంటే చాలు 'ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ఎప్పుడు ముగ్గుల పోటీలు ఉంటాయని ఎదురు చూస్తాను. ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పొందడం చాలా సంతోషంగా ఉంది.

### ముగ్గుల పోటీలో పాల్గొనడం సంతోషంగా ఉంది

: డి.నవనీత, ద్వితీయ బహుమతి విజేత, బాన్సువాడ



ప్రతీ సంవత్సరం 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి మహిళలు అధికసంఖ్యలో పాల్గొనడం.. అందులో నేను పాల్గొనడం సంతోషంగా ఉంది. మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. అలాగే ప్రతీ సంవత్సరం కూడా ముగ్గుల పోటీలతో పాటు ఇతర కార్యక్రమాలు కూడా నిర్వహిస్తే మహిళల్లో ఎంతో చైతన్యం వస్తుంది.

### తెలుగు సంస్కృతిని గుర్తుచేసేలా..

: కే.అశ్విని, తృతీయ బహుమతి విజేత, కామారెడ్డి



తెలుగు సంస్కృతిని ఇప్పటితరం మహిళలకు, యువతులు గుర్తించేలా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ప్రతియేటా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయం. ప్రస్తుతం ఈ ఆధునిక సమాజంలో తెలుగు సంస్కృతిని మర్చిపోయి.. కొందరు యువతులు, మహిళలు పాశ్చాత్య సంస్కృతి వైపు నడుస్తున్నారు. ఇలాంటి సమయంలో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' మహిళలకు ముగ్గుల పోటీలు పెట్టడం సంతోషకరం.

## జిల్లాలో రేపటి వరకు సోయా కొనుగోళ్లు

మద్నూర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నాఫెడ్ ఆధ్వర్యంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం 9 సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, జనవరి 7 వరకు రైతుల వద్ద ఉన్న సోయా కేంద్రాలకు తెచ్చి విక్రయించుకోవాలని జిల్లా నాఫెడ్ మేనేజర్ ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు నిలిపివేస్తారని సూచించారు. జిల్లాలో రైతులు ఈ ఏడాది 91,935 ఎకరాలలో సోయా వేశారని. జనవరి 1వరకు 8071 రైతుల నుంచి 13,7871 పంటను గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## త్రిలింగేశ్వర ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

నాగిరెడ్డిపేట, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాండూర్ గ్రామంలోని అతి పురాతన ఆలయమైన త్రిలింగేశ్వరాలయ కమిటీ రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని కోరారు. తాండూర్ త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, ఆలయ విశిష్టతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇందులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు రాంచంద్ర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానకార్యదర్శి దీవిటి కిష్టయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, గోపాల్, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

## రోడ్డు నిబంధనలు తప్పనిసరి

- రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలి
- మద్నూర్ ఎంవీఐ సుభాష్

మద్నూర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మద్నూర్ ఎంవీఐ ఉట్నూర్ సుభాష్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి-అకోలా 161 జాతీయ రహదారిపై రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. లారీ డ్రైవర్లకు ఆయన అవగాహన కల్పించడంతో పాటు స్టిక్కర్లను అతికించారు. ఆయన మాట్లాడుతూ రోడ్లపై వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. వాహనదారుడు బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమ కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తుంటారని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్దదిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీటు బెల్ట్ తప్పకుండా ధరించాలన్నారు. మద్యం తాగి ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ రజిని, చెక్ పోస్టు సిబ్బంది ఉన్నారు.

### రహదారి నియమాలు పాటించాలి

పెద్దకొడప్‌గల్: రహదారిపై ప్రయాణించేవారు భద్రత నియమాలు పాటించి తమ ప్రయాణాన్ని సాఫీగా చేసుకోవాలని పెద్దకొడప్‌గల్ ఏఎస్ఐ రాములు తెలిపారు. రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బేగంపూర్ చౌరస్తా వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రాములు మాట్లాడుతూ ప్రయాణికులు వాహనాలు నడిపే సమయంలో రహదారి నియమాలు పాటించి ముందుకు సాగాలని సూచించారు. దీంతో పాటుగానే ప్రధాన రహదారిపై నుండి గ్రామాలకు వెళ్లే సమయంలో రహదారికి ఇరుపక్కల చూసిన తర్వాత వాహనాలు మళ్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి మేనేజర్ ప్రతాప్‌సింగ్, పోలీస్‌సిబ్బంది సాయిశివ, రమేష్, జైపాల్‌రెడ్డి, అంజయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న మద్నూర్ చెక్ పోస్టు ఎంవీఐ



పెద్దకొడప్‌గల్‌లో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## ఫటా..ఫట్...

### యాసంగిలో 9800 ఎకరాల సాగుకు ప్రణాళిక

● నిజాంసాగర్ వ్యవసాయశాఖ అధికారి అమర్‌ప్రసాద్



యాసంగిలో 9,800 ఎకరాలసాగుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి అమర్‌ప్రసాద్ ఆంధ్రజ్యోతిపేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన పంటల సాగు గురించి వివరాలను వెల్లడించారు.

**ఆంధ్రజ్యోతి:** ఈయాసంగిలో మండలంలో ఎన్ని ఎకరాల్లో పంటలను సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు?

**ఏవో:** మండలంలో ఈయాసంగిలో 9,800 ఎకరాలలో సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. రైతులు 95శాతం వరిపైరు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

**ఆంధ్రజ్యోతి:** మండలంలో యాసంగిలో ఆరుతడి పంటలు ఎన్ని ఎకరాల్లో వేశారు?

**ఏవో:** మండలంలో యాసంగిలో 1800 ఎకరాల్లో జొన్న, మొక్కజొన్న,శనగ పంటలు వేశారు.

**ఆంధ్రజ్యోతి:** రైతుభరోసా పథకం కింద ఎంత మంది రైతులకు అర్హులై ఉన్నారు?

**ఏవో:** మండలంలో రైతు భరోసా పథకానికి 5,620 మంది రైతులు అర్హులని ప్రభుత్వం వీరందరికీ రైతు భరోసా ప్రణాళిక సిద్ధంగా ఉంది.

**ఆంధ్రజ్యోతి:** నిజాంసాగర్ ప్రాజెక్టు పనులు నిజాంసాగర్ మండలం ఆయకట్టు ఎంత ఎన్ని గ్రామాలకు సాగు నీరు అందుతుంది?

**ఏవో:** నిజాంసాగర్ మండలంలో నిజాంసాగర్ ఆయకట్టు కింద 900 ఎకరాలకు సాగు నీరు అందుతుందని నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా అచ్చంపేట, అరేపల్లి, బంజపల్లి గ్రామాలకు తాగునీరు అందుతుంది.

**ఆంధ్రజ్యోతి:** రైతు భరోసా పథకం కింద ఇప్పటి వరకు ఎంత మంది రైతులకు బీమా చెల్లించారు. ఇంకా ఎంత మంది రైతులకు చెల్లించాలి?

**ఏవో:** నిజాంసాగర్ మండలంలో ఇప్పటి వరకు 526 మందికి రైతు భరోసా పథకం కింద ఐదు లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని, మరో రైతులకు రైతు బంధు చెల్లించేందుకు ఎల్ఐసీకి సిఫారసు చేయడం జరిగింది.

● ( ఆంధ్రజ్యోతి, నిజాంసాగర్ )

### ఎస్‌జీటీ నూతన కమిటీ ఎన్నిక

బాన్సువాడటౌన్,జనవరి 5(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండల ఎస్‌జీటీ సంఘం నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నట్లు అయ్యాల సంతోష్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా పవార్‌హిరాలాల్, ప్రధానకార్యదర్శిగా పొతుగంటి హనుమాండ్లు, కోశాధికారిగా శ్రీనివాస్‌నాయక్, ఉపాధ్యాక్షులుగా రాథోడ్‌సంజయ్, నంద్యాల రవి, అందేపండరి, రమేష్‌నాయక్, కార్యనిర్వహక కార్యదర్శి అజ్మీరా విఠల్, కర్రోళ్ల శ్రీకాంత్, దశరథ్, శ్రీకాంత్‌రెడ్డి, సభావత్ లక్ష్మన్,అమృత్ శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌జీటీ సమస్యలపైన పోరాటం చేసి సమస్యలు పరిష్కరించేవిధంగా కృషిచేస్తానని మండల అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలోసత్యనారాయణ, పర్వయ్య, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విరాళం

మాచారెడ్డి,జనవరి 5(ఆంధ్రజ్యోతి):మండలంలోని చుక్కపూర్ గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం రూ.10 వేల విరాళాలు పలువురు భక్తులు అందించినట్లు ఆలయ పూజారులు తెలిపారు.ఇస్సానగర్‌కు చెందిన విజయలక్ష్మీరూ.5001,నిజామాబాద్‌కు చెందిన ధన్నేవార్ అమృతరావులు రూ.5001లను విరాళంగా అందించారని తెలిపారు.

### శబరిమలైకి తరలివెళ్లిన అయ్యప్పస్వాములు

భిక్కనూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలం రోజుల పాటు ఎంతోభక్తితో దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు ఆదివారం మాల విరమణకు శబరిమలైకి తరలివెళ్లారు. ముందుగా అయ్యప్ప ఆలయంలో స్వామివారికి గురుస్వాములు సుబ్బారావు, గంగాగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అయ్యప్పస్వాములు 20 మంది ఇరుముడితో ప్రత్యేక వాహనాల్లో శబరిమలైకి తరలివెళ్లారు.

### కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

ఆర్మూర్‌రూరల్, జనవరి5(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని పీవీఆర్ భవన్‌లో ఆదివారం ఏబీవీపీ జిల్లా మాజీ కన్వీనర్ కలిగోట శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్,పట్టణ ఉపాధ్యక్షుడు అల్జాపూర్‌కిరణ్, పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కోటగిరి,జనవరి5(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని భీముని గుట్ట తండా గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గైని పవన్(22)అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. నాగేంద్రపూర్ గ్రామానికి చెందిన పవన్ ఉదయం పొలంలో స్ప్రే మందు పిచికారి చేయడానికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కోళ్ల ఆటో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న పవన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి గాయాల పాలైన పవన్ చికిత్స నిమిత్తం 108లో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి షైనయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### పేకాట స్థావరంపై దాడి

● ఐదుగురి వ్యక్తుల అరెస్టు.. రూ.9400 స్వాధీనం

రెంజల్,జనవరి5(ఆంధ్రజ్యోతి):రెంజల్ మండల కేంద్రంలోని సొసైటీ గోదాం వెనుకల రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్ఐ సాయన్న ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.9400లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందించాలని, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

### నేటి నుంచి బాల్కొండ మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

ముప్కాల్, జనవరి5(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ 6, 7, 8, 9 తరగతులకు విద్యార్థుల నుంచి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీనివాస్‌ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26సంవత్సరానికి గాను ఖాళీ ఉన్న సీట్ల కోసం ఈనెల 6నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూ చించారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష మార్చి 13వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు. మోడల్ స్కూల్‌లో నాణ్యమైన బోధనతో పాటు ఇంగ్లీష్ మీడియంలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని, ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం ఉంటుందని ఆయన తెలిపారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



సాలూరాలో సహకార సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నాళేశ్వర్‌లో గోదాంను ప్రారంభిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

సాలూర, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘ గోదాం, సాలంపాడ్ గ్రామాల్లో వ్యవసాయ సహకార సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాల్లో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులోకి ఉంచాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలను అందించడం కొరకే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నీ విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దు అకాడమీ చైర్మెన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాలయ చైర్మెన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, డైరెక్టర్లు గిర్దావర్ గంగారెడ్డి, జి.శరత్, సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యాదాము, వైస్‌చైర్మెన్ చీల శంకర్, మండల అ ధ్యక్షుడు మంధర్న రవి, నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ సంగెపు భూమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్తెపు శంకర్, అల్లె రమేష్, ఖాజాపూర్ అశోక్, ఇల్తెపు రమేష్, సురేష్ పటేల్, డిస్కో సాయిలు, సొక్కం రవి, షైదపు నాగరాజు, కెజి గంగారాం, సొసైటీ సీఈఓ బస్వంత్‌రావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

● క్రీడలు శారీరక ధారుడ్యానికి ఉపయోగపడతాయి

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలో సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా ప్రతిఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తూ గ్రామాల్లోని యువకుల్లో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. క్రికెట్ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోటోర్నమెంట్ నిర్వాహకులు,క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నవీపేట:** మండలంలోని బినోల సొసైటీ ఆధ్వర్యంలో నాళేశ్వర్, లింగాపూర్‌లలో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాంలను ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాళేశ్వర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి రూ.7లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాళేశ్వర్‌లో నూతనంగా గ్రంథాలయం ఏర్పాటుతో పాటు పశువైద్య శాలలో పశువైద్యుడిని నియమిస్తామని, పెండింగ్‌లో ఉన్న తుంగిని నుంచి నాళేశ్వర్ వెళ్లే రోడ్డును పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు నాళేశ్వర్‌లోని రాజరాజేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతిరెడ్డి రాజిరెడ్డి, బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు, వైస్ చైర్మన్ బాబర్, నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాంచందర్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, నర్సింగ రావు, మానికేశ్వర్ రావు, బాలచందర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు సరిన్, సాయిలు తదితరులున్నారు.

## నియోజకవర్గాలు వేరైనా మానాల గ్రామాభివృద్ధికి కృషి చేస్తా..




మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, జనవరి 5:( ఆంధ్రజ్యోతి ) రాజన్న సిరిసిల్లా జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామం మడల, పంచాయతీపరంగా వేములవాడ నియోజికవర్గం పరిధిలోకిరాగా, ఎమ్మెల్యే బాల్కొండ, ఎంపీ నియోజికవర్గం నిజామాబాద్ పరిధిలోకి వస్తుందని మానాల గ్రామాన్ని అభివృద్ధి పర్చడం ఇద్దరి బాధ్యత అవుతుందని తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ అన్నారు. మానాల గ్రామానికి చెందిన గతంలో ఏకగ్రీవ మాజీ సర్పంచ్, మూడు జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి మలోత్ నరహరి నాయక్ పదవీ విరమణ కార్యక్రమాన్ని తన స్వగ్రామం మానాలలో జరుపుకోగా ఆది శ్రీనివాస్ తోబాటు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రసహకార లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, వివిధ జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరహరినాయక్ మానాల గ్రామ సర్పంచ్‌గా టౌన్‌ప్లానింగ్ అధికారిగా అందించిన సేవలను కొనియాడారు. అనంతరం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామాల అభివృద్దే ధేయంగా అభివృద్దిద చేశామని మానాల మారుములగ్రామ మైనప్పటికి పట్టణ స్థాయి లో రహదారులు అంర్గత రహదారులు, తాగు సాగునీటివనరులు సమకూర్చి అభివృద్ధి చేశానన్నారు. గ్రామానికి గిజన ఆశ్రమపాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మంజూరి చేయిచుకుని పక్కాభవనాలు నిర్మిపజేశామని త్వరలోనే వాటిని ప్రారంభించుకునే ఏర్పాటు జరుగుతున్నాయన్నారు. తాను అధికారంలో లేకపోవడంలో కొన్ని మిగిలిపోయిన అభివృద్దిపనులు చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, జిల్లా పార్టీ అధ్యక్ష్యుడు మానాల మోహన్ రెడ్డిపైన ఉటుందని గుర్తు చేశారు. ఈ అభివృద్ధిలో నరహరి నాయక్ పట్టుదల ఎంతో ఉందని గుర్తుచేశారు. పదవివి రమణ స్వగ్రామంలో ఆత్మీయుల మధ్య జరుపుకోవడం అనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మానాల అభివృద్దిపై దృష్టిసారించాలని శేషజీవితం పట్టణంలో కాకుండా స్వగ్రామంలో గడుపుతు అటు తల్లిదండ్రుకు ఇటు స్వగ్రామానికి తమవంతు సేవలందించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి కోరారు. అనంతరం పదవి విరమణ పొందిన నరహరి నాయక్ దంపతులను శాలువలతో ముఖ్యఅతిదులు,ఆత్మీయులు, కుటుంబసభ్యులు, వివిద జిల్లా , గ్రామానికి చెందిన వివిద శాఖల అధికారులు శాలువలు గజమాలలతో ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానాలతో పాటు వివిద గ్రామాల తాజా మాజీ ఎంపీపీలు, సర్పంచ్ , ఎంపీటీలు సహకార సంఘాల చైర్మన్‌లు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పిప్రిలో నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌రూరల్, జనవరి5(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నూతన సంవత్సర కానుకగా రైతుల అభివృద్ధికి, పేదల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, మండల అధ్యక్షుడు రోహిత్‌రెడ్డిలు మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకంలో భాగంగా అన్నదాతలకు అందజేస్తున్న పెట్టుబడి సహాయాన్ని రూ.6వేల నుంచి రూ.10 వేల వరకు పెంచడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదే విధంగా దేశవ్యాప్తంగా పేదప్రజల సౌకర్యార్థం రూ.2కోట్ల ఇళ్ల నిర్మాణానికి సర్వే నిర్వహించడం సంతోషకరమన్నారు. పేదప్రజలు, రైతుల శ్రేయస్సు కోసం ఆహర్నిశలు పాటుపడుతున్న ప్రధాని నరేంద్రమోదీకి ప్రజలందరు అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో కేసీ.ముత్తెన్న, రవి, పండరి, భూషణ్, కృష్ణ, ప్రీతం, దేవారెడ్డి, భోజన్న, ఉదయ్‌గౌడ్, పీర్‌సింగ్‌నాయక్, దాసరి గోపి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ముప్కాల్‌లో బాధిత కుటుంబానికి చెక్కును పంపిణీ చేస్తున్న నాయకులు

ముప్కాల్, జనవరి5(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలో బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన ఈరవత్రి అనిల్‌కు బాధిత కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కు మోహన్, అబ్రర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

బాల్కొండ మండలంలోని జలాల్‌పూర్‌కు చెందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కావడంతో బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్పంద అనిల్, గడ్పంద ప్రదీప్, ఎంబరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

**నవీపేట:** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ వెంకట రమణ తెలిపారు. ఉదయం 10గంటలకు మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా ఈ కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మండలంలో 72మందికి సంబంధిత చెక్కులు మంజూరయ్యాయని ఆయన వివరించారు.

## మరిమడ్ల రహదారి పరిశీలన



మానాల మరిమడ్ల రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, జనవరి 5:( ఆంధ్రజ్యోతి ) మానాల గిరిజన గ్రామాల ప్రజల చిరకాలకోరిక మరిమడ్ల రహదారి పనులను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం సందర్శించి పరిశీలించారు. తగ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎ కేసీఆర్‌ను ఒప్పించి ఫారెస్టు క్లియరెన్స్ చేయించి రెండు గ్రామాల మధ్య గిరిజనుల బంధుత్వాలను మరింత మెరుగుపర్చేవిధంగా మానాల మరిమడ్ల రహదారిని మంజూరు చేయిచి పనులను సైతం ప్రారంభించామని ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోగా ఎడాదిక్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని విమర్శించారు, ఇప్పటికైన పనులు త్వరితగతిన ప్రారంభించి గిరిజనుల ఆశాలు చిగురింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మానాల అడ్డబోరుతండా, గైదిగుట్ట తండాబడితండా, సర్పంచ్‌తండా తదితరగ్రామాల్లో పర్యటించి బాధితకుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట ఆ యా గ్రామాల మాజీసర్పంచ్‌లు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ఆర్మూర్‌రూరల్, జనవరి5(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్, కొటా ర్మూర్‌లోని విశాఖనగర్‌లో శ్రీరామసత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం నూతన ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఉదయం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షునిగా లోక దయాకర్‌రెడ్డి, ప్రధానకార్య దర్శిగా లిక్కి గంగాధర్, కోశాధికారిగా రాజలింగం, ఉపాధ్యక్షులుగా హరి ప్రసాద్, ప్రధానకార్యదర్శిగా జక్కుల మోహన్, సంయుక్త కార్యదర్శులుగా రంగు నవీన్‌లను ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు రెండేళ్ల పాటు పదవీ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బెన్కి నారాయణ, శంకర్, రాజేశ్వర్, దీపక్‌కుమార్, సతీష్‌రెడ్డి, భోజారెడ్డి, రాజేందర్‌గౌడ్, అశోక్, సంజయ్ గౌడ్, ఆలయ అర్చకుడు గౌతమ్‌పాండే, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయిలో పతకాన్ని సాధించిన దోమకొండ గడికోట ఆర్చరీ క్రీడాకారుడు



అనుదీప్

దోమకొండ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో నిర్వహించిన ఆర్చరీ పోటీల్లో దోమకొండ గడికోటకు చెందిన ఆర్చరీ క్రీడాకారుడు అనుదీప్ పతకాన్ని సా ధించి నట్లు కోచ్ ప్రతాప్‌దాస్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో జరిగిన ఆర్చరీ జాతీయ స్థాయి పోటీల్లో రికర్వ్ విభాగంలో అనుదీప్ మంచి ప్రతిభాపి బ్రౌంజ్ మెడల్ సాధించాడని అన్నారు. కాగా జాతీ యస్థాయిలో పతకాన్ని సాధించిన క్రీడాకారుడిని భిక్క నూరు, దోమకొండ మండలాల ప్రజాప్రతినిధులు, నాయ కులు, ఆర్చరీ క్రీడాకారులు అభినందించారు.

### కాంగ్రెస్‌లో చేరిన సుంకెట్ గంగపుత్ర సంఘ సభ్యులు

మోర్తాడ్, జనవరి5(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుంకెట్ గ్రామంలో మత్స్య సహకార సంఘ సభ్యులు ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితులై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజాపాలనకు మద్దతుగా సునీల్‌కుమార్ నాయకత్వంలో పని చేయుటకు కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాల్‌యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుడ ముత్యాల రాములు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### వేల్పూర్ చెక్‌డ్యాంలో దొరికిన అరుదైన చేప



వేల్పూర్, జనవరి5(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ చెక్‌డ్యాంలో ఆదివారం నిండ నీటితో ఉన్న చెక్‌డ్యాంలో గంగపుత్రులు చేపలు పడుతుండగా 15కేజీల అరుదైన బొచ్చచేప చిక్కడంతో గంగపుత్రుడు బండి కిషన్ ఆనందం వ్యక్తం చేశారు. ఈసంద ర్భంగా గంగపుత్రుడు మాట్లాడుతూ సుమారు 25ఏళ్ల నుంచి చేపడుతు న్నానని ఇటువంటి పెద్ద చేప చిక్కడం ఇదే మొదటిసారి అన్నారు.

- వేల్పూర్ చెక్‌డ్యాంలో గంగపుత్రుడికి దొరికిన అరుదైన 15కేజీల చేప

### జాన్కంపేట్‌లో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేల్పూర్, జనవరి5(ఆంధ్రజ్యోతి):జాన్కంపేట్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బంగాలి రవి కుటుంబాన్ని ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు రవి కుటుంబ పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న సునీల్‌కుమార్ వారి అనుచరులు రవి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహా యం అందించిన సునీల్‌కుమార్‌కు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### గల్ఫ్ మృతుడికి అంత్యక్రియలు



ముత్తన్న మృదేహం

కమ్మర్‌పల్లి,జనవరి5:(ఆంధ్ర జ్యోతి) మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన అల్లకొండ ముత్తన్న (55) ఉపాధి నిమిత్తం దుబాయి దేశం వెళ్లగా గత డిసెంబరు 13న తీవ్రమైన గుండె పోటు రావడంతో మరణించాడు. కాగా మృతదేహం ఆదివారం స్వగ్రామం చేరడంతో కుటు ంబసభ్యులు అశ్రునయనాలతో అంతక్రియలు నిర్వహించారు. అల్లకొండ ముత్తన్న మృతదేహం గల్ఫ్‌కార్మికుల రక్షణ సమితి అధ్యక్షుడు నరసింహం సహకాంతో స్వగ్రామం చేరింది. మృతుడికి భార్య లావణ్య, కొడుకులు శ్రీనాథ్, ఉన్నారు.

### చాత్తాద శ్రీవైష్ణవ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్మూర్‌రూరల్,జనవరి5(ఆంధ్రజ్యోతి):ఆర్మూర పట్టణంలోని శ్రీవైష్ణవ సంఘ భవనం లో ఆదివారం చాత్తాద శ్రీవైష్ణవ సంఘ క్యాలెండర్‌ను ఎస్సై తిరునగరి గోవింద్, స్థానిక కౌన్సిలర్ గంగామోహన్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్య క్షుడు డివిఎస్.చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి అసూరి గోవిందరాజస్వామి, కోశాధికారి దయా సాగర్, గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య, సంఘ సభ్యులు నర్సింహచారి, జేవీసీ.ప్రకాష్, రవికాంత్, శేషరాజు బాస్కర్, కిరణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీవైష్ణవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై, కౌన్సిలర్

### బాధిత కుటంబాలకు పరామర్శ

కమ్మర్‌పల్లి, జనవరి 5:( ఆంధ్రజ్యోతి ) కమ్మర్‌పల్లి మండలంలోని పలు గ్రామాలో బాధిత కుటంబాలను బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదివారం పరమార్శించారు. మండలంలోని నాగాపూర్ గ్రామంలో పాముకాటుకు గురై జమున అనే మహిళ మరణించిగా ఆమె కుటుంబసభ్యులను సునీల్ కుమార్ పరమార్శించారు. కిడ్నీ సంబంధిత వ్యాదితో బాదపడుతు ఇటీవలే బషీరాబాద్ గ్రామ సర్పంచ్‌సక్కరం అశోక్ మరణించడంతో ఆయాన కుటుంబాన్ని, అదేగ్రామానికి చెందిన మునుగంటి నర్సయ్య మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరమార్శిచారు. ఆయన వెంట మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, మండల పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు బుచ్చిమల్లయ్య, వేముల గంగారెడ్డి, శ్రీరాముల మురళి, కస్తూరి శ్రీనివాస్, జైడి శ్రీనివాస్, సక్కరం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను పరామర్శ

టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ మామ ఇటీవల కోరుట్లలో మృతిచెందడంతో ఆయన స్వగ్రామం కోరుట్ల వెళ్లి ఈరవత్రి అనిల్‌ను బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట జిల్లా నాయకులు సుంఎట రవి, పడిగెల ప్రవీన్, తక్కూరి దేవేందర్, పాలెపునర్సయ్య, సుంకెట బుచ్చన్న, అబ్దుల్ రఫీ, అజారోద్దీన్ , మెహన్ నాయక్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కోకోకోలా కంపెనీకి విద్యార్థుల ఎంపిక

మాక్లూర్, జనవరి5(ఆంధ్రజ్యోతి): మండలంలోని విజయ్‌రూరల్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు యాక్సిందర్ హిందుస్థాన్ కోకోకోలాకు విద్యార్థులు ఎంపికయ్యారు. ఆదివారం కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎల్లప్పుడు ప్రతిభను నిరూపించుకున్నారని, కళాశాలలో అందిస్తున్న విద్యప్రమాణాలు, శిక్షణ విలువలను ప్రతిబింబిస్తోందన్నారు.ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి అభినందించారు.ఈకార్యక్రమంలో ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది పాల్గొన్నారు.

### 7న నవీపేటలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక

నవీపేట,జనవరి5(ఆంధ్రజ్యోతి): ఈ నెల 7న మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నవీపేట 33/11సబ్ స్టేషన్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నవీపేట, జన్నేపల్లి సెక్షన్ పరిధిలోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమానికి హజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.


నిజామాబాద్‌లో ముగ్గుల పోటీలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకుంటున్న యువతులు


కామారెడ్డిలో రెండో బహుమతి గెలుపొందిన బాన్సువాడకు చెందిన నవనీత


● బోధన్‌లో ముగ్గులు వేస్తున్న యువతులు


బోధన్‌లో ద్వితీయ విజేత లతకు నగదు బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


నిజామాబాద్‌లో ముగ్గులు వేస్తున్న యువతులు


కామారెడ్డిలో మూడోబహుమతి గెలుపొందిన కామారెడ్డికి చెందిన కే.అశ్విని


నిజామాబాద్‌లో రెండో బహుమతిని అందుకుంటున్న భవాని


నిజామాబాద్‌లో మూడో బహుమతిని అందుకుంటున్న పూజిత


బోధన్‌లో తృతీయ విజేత రాణికి నగదు బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

# ఇలపై హరివిల్లు

'ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ము త్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)' వారి ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రం, బోధన్ డివిజన్ కేంద్రంతో పాటు కామారెడ్డి జిల్లా కేంద్రంలోనూ అట్టహాసంగా జరిగాయి. ముత్యాల ముగ్గు పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీల్లో పాల్గొనేందుకు యువతులు, మహిళలు భారీగా తరలివచ్చారు. ముత్యాల ముగ్గులేసి.. అందులో రంగులు అద్దారు. పాల్గొన్న యువతులు, మహిళలకు అతిథులు బహుమతులను అందజేశారు.

● ఆంధ్రజ్యోతి నిజామాబాద్ / కామారెడ్డి/ బోధన్




ముగ్గులను పరిశీలిస్తున్న ముఖ్యఅతిథి తాహెర్


నిజామాబాద్‌లో ముగ్గులు వేస్తున్న యువతులు


ముగ్గుల విశిష్టతను వివరిస్తున్న రచయిత శారద హన్మాండ్లు






వేదికపై మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్


బోధన్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న ఆంధ్రజ్యోతి నిజామాబాద్ బ్రాంచి మేనేజర్ తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్, బ్యూరో సంపత్




బోధన్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలో ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


నిజామాబాద్‌లో ముగ్గుల పోటీ విజేతలతో అతిథులు, ఆంధ్రజ్యోతి సిబ్బంది


నృత్యం చేస్తున్న పోటీలో పాల్గొన్న యువతులు


కామారెడ్డిలో ముగ్గులు వేస్తున్న మహిళలు


నిజామాబాద్‌లో ముగ్గుల పోటీకి హాజరైన యువతులు, మహిళలు




ముగ్గులను పరిశీలిస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది


కామారెడ్డిలో ముగ్గులు పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు


కామారెడ్డిలో ముగ్గుల పోటీకి హాజరైన యువతులు, మహిళలు


కామారెడ్డిలో ముగ్గు వేస్తున్న మహిళ



శబరిమలకు తరలివెళ్తున్న అయ్యప్ప స్వాములు

## శబరిమలకు తరలిన అయ్యప్పలు

భిక్కనూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలం రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు ఆదివారం మాలవిరమణకు శబరిమలైకి తరలివెళ్లారు. ముందుగా అయ్యప్ప ఆలయంలో స్వామివారికి గురుస్వాములు సుబ్బారావు, గంగాగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అయ్యప్పస్వాములు 20మంది ఇరుముడితో ప్రత్యేక వాహనాల్లో శబరిమలైకి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు అయ్యప్ప నామ స్మరణతో మార్మోగాయి. శబరిమలైకి తరలివెళ్లిన వారిలో గురుస్వాములు అందె మహేందర్‌రెడ్డి, సామల భరత్, ఎంఎస్ భిక్షపతి, రామకృష్ణ, గంగాగౌడ్, చంద్రమోహన్, శ్రీనివాస్, మురళీగౌడ్, తదితరులు ఉన్నారు.

## గెస్ట్ లెక్చరర్‌ల సమస్యలు పరిష్కరించాలి

● విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్

కామారెడ్డిటౌన్,జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్య బోధిస్తున్న గెస్ట్ లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్ అన్నారు. కనీస ఉద్యోగభద్రత లేకపోవడం బాధకరమైన విషయమని సుప్రీం కోర్టు తీర్పుమేరకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీకళాశాలలు గెస్ట్ లెక్చరర్‌ల మీద ఆధారపడి పనిచేస్తున్నాయని అన్నారు.గంటల బెస్ట్‌పేమెంట్ రద్దుచేసి కన్సలిడెంట్ పేమెంట్ ఇవ్వాలని తెలిపారు. గత కొన్నిరోజులుగా సమ్మె చేస్తున్న సమగ్రశిక్ష అభియాన్‌ఉద్యోగస్తులను ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయిరాం, ప్రభాకర్, శ్రీకాంత్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.


# మిస్టరీగానే ముగ్గురి ఆత్మహత్యల కేసు!

● జిల్లా పోలీసు శాఖలో పక్షం రోజులవుతున్నా.. కొలిక్కిరాని విచారణ ● ఎస్సై, మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మరణాలపై వీడని సస్పెన్స్ ● ఇంకా రాని సైబర్, ఫోరెన్సిక్ రిపోర్టు ● మరణాలపై ఎటూ తేల్చలేకపోతున్న జిల్లా పోలీసు శాఖ ● ఎందుకు చనిపోయారనే దానిపైనే మృతుల కుటుంబాల్లో మెదలుతున్న ప్రశ్న

కామారెడ్డి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎస్సై సాయి కుమార్, మహిళ కానిస్టేబుల్ శృతి, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్‌ల మృతిపై ఇంకా మిస్టరీ వీడడం లేదు. ఈ ముగ్గురు మృతిచెంది పక్షం రోజులవుతున్న కేసు మాత్రం కొలిక్కి రావడం లేదు. ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. వీరు ఎలా మృతి చెందారనే దానిపై జిల్లా పోలీసుశాఖ సైతం ఎటూ తేల్చలేకపోతోంది. సైబర్ ఫోరెన్సిక్ రిపోర్టు వస్తేకానీ.. ఈ ముగ్గురి మృతిపై మిస్టరీ వీడేటట్లు లేదని పోలీసు అధికారులు సైతం చెప్పుకొస్తున్నారు. జిల్లా పోలీసు శాఖ మాత్రం వీరు అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో నీటమునిగి మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తెల్చారే తప్ప. కేసులో మాత్రం ఉన్న ఎన్నో ప్రశ్నలకు నివృత్తి మాత్రం చేయడం లేదు. కానీ మృతుల కుటుంబాల్లో మాత్రం అసలు ఎలాంటి ఇబ్బందులు లేకున్నప్పటికీ.. వీరు ఎందుకు చనిపోయారనే దానిపైనే ప్రశ్నలు మెదలుతున్నాయి. ఈ ముగ్గురి మృతికేసుపై జిల్లా పోలీసు శాఖ వీలైనంత త్వరగా కొలిక్కి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. వీరి మృతిపై ఎన్నో ఆరోపణలు, కథనాలు వచ్చినప్పటికీ అవి వాస్తవమా? అవాస్తవమా? పోలీసు శాఖ నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

### కొలిక్కిరాని విచారణ

అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువులో గత డిసెంబర్ 25 అర్ధరాత్రి ఇద్దరి మృతదేహాలు, మరుసటి రోజు మరో మృతదేహం తేలిన విషయం తెలిసిందే. ఈ ముగ్గురి మరణాల కేసులో విచారణ పక్షం రోజులవుతున్న కొలిక్కి రావడం లేదు. సరైన ఆధారాలు లేకపోవడంతో కేసు ముందుకు కదలడం లేదు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ కేసును చేధించేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ముగ్గురి మొబైల్‌లను సైబర్ ఫోరెన్సిక్ పరీక్షల నిమిత్తం జిల్లా పోలీసు శాఖ హైదరాబాద్‌కు పంపించి సుమారు వారం రోజులు గడుస్తున్న ఆ రిపోర్టు ఇప్పటికీ రాలేకపోయింది. మృతుల మొబైల్ ఫోన్‌లు ఓపెన్ కాకపోవడంతో జిల్లా పోలీసులు సైబర్ ఫోరెన్సిక్‌కు పంపారు. ఆ రిపోర్టు వస్తేకాని విచారణ కొలిక్కి వచ్చే అవకాశం లేదని జిల్లా పోలీసు అధికారులు అంటున్నారు. అయితే ఈ ముగ్గురు ఎందుకు అక్కడికి వెళ్లారు? వారి మధ్యనున్న వివాదం ఏమిటి? చనిపోవాల్సినంత అవసరం ఏం ఉందనే? అంశాలపై ఇప్పటికీ ఎలాంటి స్పష్టత రాలేదు. అయితే పోలీసుల క్షేత్రస్థాయి విచారణలో మాత్రం వీరు చెరువులో మునిగిపోవడంతోనే మృతి చెందారని అయితే ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు మొదటి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా ఆ పర్సన్‌ను కాపాడేందుకు మిగితా ఇద్దరు దూకి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై కూడా పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో స్పష్టత లేదు.



### ముగ్గురి మరణాలపై సందేహాలు ఎన్నో..

ఈ ముగ్గురి మరణాలపై ఎన్నో సందేహాలు ఉన్నాయి. ఈ సందేహాలను పోలీసుశాఖ నివృత్తిచేయాల్సి ఉంది. ముగ్గురు చెరువు వద్దకు ఎందుకు వచ్చారనేది ఇప్పటికి మిస్టరీగానే మారింది. మాట్లాడుకునేందుకు పలు ప్రాంతాలు ఉండగా అడ్లూర్‌ఎల్లారెడ్డి పెద్దచెరువునే ఎందుకు ఎంపిక చేసుకున్నారనేది తేలాల్సి ఉంది. ఆత్మహత్య చేసుకుందామని మొదట నిర్ణయించుకున్న తర్వాతే వారు చెరువు వద్దకు వచ్చారా? అనేది నిర్ధారణ కావాల్సి ఉంది. ఎస్సై సాయికుమార్ కానిస్టేబుల్ శృతి, నిఖిల్‌ల మధ్య ఏ విధమైన సంబంధాలు ఉన్నాయనేది నిర్ధారణ జరిగితే విచారణలో పురోగతి లభించే అవకాశాలు ఉన్నాయి. వివాదాలు పరిష్కరించుకునేందుకు చెరువు వద్దకు ముగ్గురు వచ్చి ప్రమాదవశాత్తు ఒకరు చెరువులో పడిపోతే కాపాడే ప్రయత్నంలోనే మిగితా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారా? అనేది పోలీసులు తెలుపుతున్నప్పటికీ దానిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబసభ్యుల మధ్య ఇలాంటి ఎన్నో ప్రశ్నలు మెదలుతున్నాయి. వీరి మృతులపై కారణం ఏం ఉంటుందనే దానిపై వీలైనంత తొందరగా తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఎంతైనా ఉందని మృతుల కుటుంబీకులు, బంధువులలో జరుగుతున్న చర్చ..!!

# రేషన్ బియ్యం తరలింపు పనులను అడ్డుకున్న హమాలీలు

● అధికారులతో చర్చలు విఫలం.. అరెస్టు

భిక్కనూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించేంత వరకు ఎలాంటి పనులను చేపట్టవద్దని భిక్కనూరు మండలంలోని జంగంపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఆదివారం సివిల్ సప్లై హమాలీ కార్మికులు రేషన్ బియ్యం తరలింపు పనులను అడ్డుకున్నారు. ఆ తర్వాత అక్కడే గోదాంల ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న సివిల్ సప్లై డీటీ కిష్టయ్య వెంటనే ఎంఎల్ఎస్ పాయింట్ వద్దకు చేరుకుని హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఆందోళన విరమించాలని, రేషన్ బియ్యం తరలింపును అడ్డుకోవద్దని కోరారు. అయినా వారు పనులను అడ్డుకోవడంతో భిక్కనూరు ఎస్సై-2 రాంచందర్ నాయక్, రాజంపేట ఎస్సై పుష్పరాజ్ సిబ్బందితో చేరుకుని సివిల్‌సప్లై హమాలీ కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుని భిక్కనూరు పోలీసుస్టేషన్‌కు తరలించారు.



జంగంపల్లి గోదాం వద్ద కార్మికులను అరెస్టు చేస్తున్న దృశ్యం



హమాలీలతో చర్చలు జరుపుతున్న సివిల్‌సప్లయ్ అధికారులు, పోలీసులు

● హమాలీల డిమాండ్లు నెరవేర్చాలి

దోమకొండ: సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల హమాలీ రేట్ల పెంపుదల జీవోను విడుదలచేసి బకాయిలు చెల్లించాలని దోమకొండ మండల హమాలీలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లుపెంచి సంక్షేమ పథకాలను అమలుచేస్తామని అంగికరించిందని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులుచేస్తున్న హమాలీ కార్మికులకు, మహిళ స్వీపర్లకు హామీలను అమలుచేయాలని అన్నారు. సివిల్‌సప్లయ్ కమిషనర్ ఇతర అధికారులు కనీసం చర్చలు జరపకుండా కాలయాపనచేస్తున్నారని వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



దోమకొండలో నిరసన తెలుపుతున్న హమాలీలు

## లోన్ యాప్‌లో డబ్బులు పోగొట్టుకుని యువకుడి ఆత్మహత్య

లింగంపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాలపై పత్రికలు, పోలీసులు ఎంత ప్రచారం చేసినా సామాన్య జనం మోసపోతునే ఉన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి రూ.52,500 పోగొట్టుకొని మనస్థాపంతో చెరవులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన లింగంపేట మండలం ఐలాపూర్‌లో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐలాపూర్‌కు చెందిన కమ్మరి గంగరాజు(28)కు ఈ నెల 2న గురువారం గృహ నిర్మాణం కోసం రుణం రూ. పది లక్షలు అందిస్తామని బెంగుళూర్‌కు చెందిన కంపెనీ నుంచి మాట్లాడుతున్నామని గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. లోన్ మంజూరుకు మీరు కొంత నగదును చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వారిని నమ్మి అదే రోజు విడతల వారీగా రూ.52,500 ఆన్‌లైన్ ద్వారా పంపించాడు. ఎంతకీ రుణం మంజూరు కాకపోవడంతో పాటు గుర్తు తెలియని వ్యక్తికి ఫోన్ చేయగా నాకు తెలియదని చెప్పాడు. మనస్థాపం చెందిన గంగరాజు మోసపోయానని గుర్తించాడు. నా చావుకు వాడే కారణమని వాట్సప్ గ్రూపులలో మెసేజ్‌లు పెట్టినట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. రుణం కోసం డబ్బులు కట్టి మోసపోయి నట్లు వాట్సప్‌లో పెట్టి ఈనెల 3న శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు తెలి పారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురు చూసినా, ఎక్కడ వెతికినా కని పించకపోవడంతో గంగరాజు తప్పిపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపాడు. కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం గాలించగా ఐలాపూర్ ఊర చెరువు తూము వద్ద గంగరాజు చెప్పులు గుర్తించినట్లు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో చెరువులో గాలించగా గంగరాజు మృతదేహం లభించినట్లు తెలిపారు. మృతుడి భార్య సోని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, శవాన్ని పోస్టుమార్టం కోసం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి తల్లి అనసూయ, తండ్రి దర్శన్, కూతురు నవ్యశ్రీ ఉన్నట్లు ఎస్సై తెలిపారు.



మృతుడు గంగరాజు

## టమాట ధర పతనంతో రైతన్నల ఆందోళన

పెద్ద కొడప్‌గల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గత నెల రోజుల కిందట టమాట 25 కిలోల బాక్స్‌కు ధర 8 వందల నుండి వేయి రూపాయల వరకు ధర పలికింది. దీంతో టమాట పంట సాగు చేసిన రైతన్నలు సంబరంతో మురిసిపోయారు. పంట దిగుబడి కూడ ఆశించిన స్థాయిలో భారీగా రావడంతో డబ్బులు కూడ ఎక్కువగా వచ్చాయి. ఇక తమ కష్టాలు తీరాయని రైతన్నలు సంబ రపడ్డారు. ప్రతి వారం వారం పంటను మార్కెట్లకు ఎగుమతి చేయ డంతో ఆర్థికంగా లాభాలను ఆర్జించారు. దీంతో టమాట పంటకు మంచి ధర పలుకుతుండటంతో ఇతర రైతులు కూడ టమాట పంట సాగు చేసేందుకు సమాయత్తమై ఒక్కొక్కరు ఎకరం నుండి రెండు ఎకరాల వరకు టమాట పంటను సాగు చేశారు. ఇక తాము కూడ ఆర్థికంగా కష్టాలు గట్టెక్కుతాయని భావించారు. ఇక పంట చేతుకు వస్తున్న తరుణంలో ఒక్కసారిగా 25కిలోల బాక్స్ ధర రూ.140 నుంచి 200 వరకు ధర పలుకుతుండటం తో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. నెల రోజుల తరుణంలో బాక్స్ ధర అమాంతంగా పడిపోవడంతో పంట సాగుచేసిన పెట్టుబడి కూడ రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టి పంటను సాగు చేస్తే అప్పులపాలు కావాల్సి వస్తుందని వాపోతున్నారు. టమాట పంటను సాగు చేస్తే లాభాలు వస్తాయని అనుకుంటే నష్టాల పాలు కావాల్సి వస్తుందని వాపోతున్నారు. రానున్న రెండు నెలల వరకు కూడ రైతులు సాగు చే సిన పంట చేతికి వస్తుందని అప్పటి వరకు ధర తక్కువగానే ఉంటుందని హోల్‌సేల్ వ్యాపారస్తులు తెలిపారు.



విక్రయానికి సిద్ధంగా ఉంచిన టమాట బాక్స్‌లు

## ఆలయ కమిటీలకు సన్మానం



ఆలయ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

దోమకొండ,జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివరామ్ మందిరం, లక్ష్మీనారాయణ ఆలయంలో నూతనంగా ఎన్నికైన కమిటీలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.శివరాం మందిరం ఆలయ అధ్యక్షులుగా కొండ అంజయ్య, డైరెక్టర్‌లు నాయిని లింగారెడ్డి, చింతల చిరంజీవి, నాగారం నర్సింలు, స్వాతిలతో పాటు ఎన్నికైన లక్ష్మీనారాయణ ఆలయ కమిటి అధ్యక్షుడు బాపురెడ్డి, డైరెక్టర్‌లు గాజుల పల్లి శేఖర్‌రెడ్డి, లింగరాజేందర్,నర్సింలు, ఆరెపల్లి గాయత్రిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, నాయకులు నర్సారెడ్డి, అబ్రబోయిన స్వామి, తాటిపల్లి శ్రీకాంత్,శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, ఎల్లంయాదవ్, రమేష్,నరేష్‌రెడ్డి, బాలరాజు, నర్సింలు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను లైంగిక వేధింపులు పాల్పడ్డ టీచర్ల అరెస్టు

నిజాంసాగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండల కేంద్రంలో నవోదయ విద్యాలయంలో విద్యార్థిలను వేధింపులకు గురిచేసిన నలుగురు టీచర్ల పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనలో ఓ ఉపాధ్యాయుడిని కర్ణాటకకు బదిలీ చేయగా మరో ముగ్గురు టీచర్లను నిజాంసాగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. నవోదయ విద్యాలయంలో గత నెల డిసెంబర్ 23వ తేదీన ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని వేధింపులకు గురి చేశాడని ఫిర్యాదులు రావడంతో పోలీసులు నవోద య అధికార యంత్రాంగం చర్యలు చేపట్టారు. సదరు ఉపాధ్యాయుని కర్ణాటక బదిలీ చేయగా మరో ముగ్గురు విద్యార్థులను వేధిస్తున్నారని రుజువు కావడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయంలో నార్త్ ఇండియా తెలంగాణ ఉపాధ్యాయుల మధ్యన గత కొన్ని రోజులుగా విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. నార్త్ ఇండియా ఉపాధ్యాయులు పెత్తనం కోసమే తెలంగాణ ఉపాధ్యాయుడిపై కట్టు కథ అల్లి తల్లిదండ్రులతో పోలీసులకు ఫిర్యాదు చేయడం కాకుండా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరిపి విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్న ఉపాధ్యాయులపై కేసు నమోదు చేశారు. నవోదయ విద్యాలయంలో ఈ సతంగమంతా బయటకు పొకకుండా ఇంచార్జి ప్రిన్సిపాల్ తోపాటు నార్త్ ఇండియా ఉపాధ్యాయుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు విపిసుత న్నాయి. సదరు విద్యార్థులకు వేధింపులకు గురిచేసిన ఉపాధ్యాయుడు తెలంగాణ జిల్లాలోని రామయంపేట్ కి చెందిన ఉపాధ్యాయుడు కావడంతో నవోదయ విద్యాలయ సమితి ఇప్పటికే కర్ణాటక కు బదిలీ చేశారు. ఈ విషయంలో ఈ సంఘటనలో పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని ఆరోపణలు వినవస్తున్నాయి. నార్త్ ఇండియా ఉపాధ్యా యుడి ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గా కొనసాగుతూ పాఠశాల నిర్వహణలో తమకేమీ పట్టనట్టుగా ఉంటున్నట్లు విద్యార్థిని విద్యార్థులు తల్లిదం డ్రులు వాపోతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కామారెడ్డిటౌన్,జనవరి 5(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో గల చైతన్య విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన 2002-03 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనం తరం వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు.



## రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వం

నసురుల్లాబాద్,జనవరి 5 (ఆం ధ్రజ్యోతి): ఎలక్షన్ మేని ఫెస్టో ఎకరానికి సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత రూ.12 వేల ఇస్తామనడం రాష్ట్ర రైతాంగానికి మోసం చేయడం సిగ్గుచేటు. రాబోయే రోజుల్లో రైతులే బుద్ధి చెప్పే రోజులు వస్తాయి. దీనికి నిర సనగా రైతు భరోసా ఎగ్గొట్టిన బాకీ సొమ్ములు వాల్ పోస్టర్ రూపంలో నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, టేకుల సాయిలు, దేశపాక సాయిలు, తదితరులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.



నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

## రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

కామారెడ్డి టౌన్,జనవరి 5(ఆంధ్రజ్యోతి):రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటిలలోకామారెడ్డి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్,సిల్వర్, బ్రౌన్ మెడల్స్ గెలిచారని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంజిత్‌మోహన్, ప్రధానకార్యదర్శి నరేష్ తెలిపారు. నవీన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు గోల్డ్, సునిల్‌రెడ్డి, దీనేష్‌లు సిల్వర్, అతికుల్లా, నరేందర్, హరీష్‌లు బ్రౌన్ మెడల్ గెలిచారని తెలిపారు.

## సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

| | |
|---|---|
| శాంతి | - రోటి కప్‌డా రోమాన్స్ |
| దర్శన్ | - యూఐ |
| ప్రియా 70 | - పుష్ప-2 |
| ప్రియా 35 | - మ్యాక్స్ |

బాన్సువాడ

| | |
|---|---|
| మహేశ్వరి | - పుష్ప-2 |
| వెంకటేశ్వర | - మ్యాక్స్ |

## చికెన్ ధరలు



| రకం | : | లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|---|
| సుగుణ (కిలో) | : | 120 | 140 | 160 |
| వెన్‌కాబ్(కిలో) | : | 130 | 160 | 190 |

